క్లుప్తంగా

ప్రభుత్వ విప్‌కు కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ వైస్ చైర్మన్

మాచర్ల: మున్సిపల్ వైస్ చైర్మన్‌గా 18వ వార్డుకు చెందిన మాచర్ల చిన ఏసోబు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో శనివారం మాచర్ల పట్టణంలోని వైఎస్సార్ సీపీ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని మున్సిపల్ వైస్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూల మాల వేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పీఆర్కే నూతనంగా మాచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎంపికైన ఏసోబుకు అభినందనలు తెలిపి మాట్లాడుతూ మాచర్ల పట్టణ అభివృద్ధికి కృషి చేయడంతోపాటు చిన ఏసోబు వైస్ చైర్మన్‌గా ఎన్నుకోవడం మరింత సముచిత స్థానాన్ని ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్, ఎస్సీ సంఘ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

నేడు లెనిన్ నగర్‌లోని హెల్త్ సెంటర్ ప్రారంభం



పిడుగురాళ్ల: పట్టణంలోని లెనిన్‌నగర్‌లోని హెల్త్ సెంటర్‌ను ఆదివారం గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ప్రారంభించనున్నారు. దీనిలో భాగంగా శనివారం మార్కెట్ యార్డు చైర్మన్ కొమెర వెంకటేశ్వర్లు లెనిన్ నగర్‌లోని హెల్త్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు చైర్మన్ కొమెర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామానికి చాలా దూరంగా ఉన్న లెనిన్‌నగర్‌లో గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో హెల్త్ సెంటర్ రావడం ఎంతో ఆనందించదగ్గ విషయమన్నారు. వీరంతా బట్టీ పనులకు పోయి హాస్పటల్‌లో కూడా చూపించుకోలేరని, దూరం వెళ్లి ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లాలన్నా వెళ్లలేక ఉండిపోయేవారని ఇప్పుడు ప్రతి చిన్న రోగానికి హెల్త్ సెంటర్‌లోనే చూపించుకోవడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. దీని ద్వారా లెనిన్‌నగర్‌తోపాటు ఇందరమ్మ కాలనీ కూడా ఈ హెల్త్ సెంటర్ దగ్గరగానే ఉంటుందని దీనిని కేటాయించటం ఎంతో మంది నిరుపేదలకు వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొని వచ్చిన వ్యక్తి ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్ సీపీ బీసీ సెల్ అధ్యక్షుడు కందులూరి శివయ్య, నాయకులు ఇర్లా గురుస్వామి, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వైఎస్సార్ జలసిరి

కారెంపూడి: మండలంలో వైఎస్సార్ జలసిరి కింద బోర్లు వేసే కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం మళ్లీ పునః ప్రారంభమైంది. వర్షాల వల్ల బోర్ వెల్ బండ్లు పొలాలకు వెళ్లడానికి వీలుపడక కొద్ది రోజుల విరామం తర్వాత షేక్ ఖాసిమ్ అనే రైతు పొలంలో శనివారం బోరు వేశారు. బోరు తవ్వకం పనులను జెడ్పీటీసీ షేక్ షఫీ, సర్పంచ్ రమావతు ప్రమీలా భాయితేజానాయక్, చెన్నకేశవస్వామి ట్రస్టు బోర్డు చైర్మన్ చల్లా వీర్లవరప్రసాదరావు, బొరిగొర్ల గురువులు కొబ్బరి కాయలు కొట్టి బోరు తవ్వకం పనులు ప్రారంభించారు. 240 అడుగుల్లో పుష్కలంగా నీరు పడ్డాయి. మెట్ట రైతుల క్షేమాన్ని కాంక్షిస్తూ వారి బాగు కోసం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చేస్తున్న కృషిపట్ల రైతుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆశ్రమానికి వితరణ

గురజాల : స్థానిక అనిగ్రేస్ వృద్ధాశ్రమానికి చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వితరణ చాటారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఆశ్రమం పాక్షికంగా దెబ్బతినడంతో మరమ్మతులు చేసుకొనుటకు చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్టు నిర్వాహకుడు చల్లగుండ్ల శ్రీనివాస్ శనివారం వితరణ అందించారు. కార్యక్రమంలో వైద్యులు రావిపాటి వెంకటేశ్వర్లు, అక్కినపల్లి సైదులు, నారాయణబట్ల సుబ్రమణ్యం, చింతకాయల దానయ్య, గూడూరి జగదీష్ తదితరులున్నారు.

వలంటీర్లను కాదు జన్మభూమి కమిటీలను కొట్టండి

పిడుగురాళ్ల: వలంటీర్లను కాదు చెప్పుతో కొట్టాల్సింది మీ జన్మభూమి కమిటీలను కొట్టండి చంద్రబాబునాయుడు, ఇంకా ఓపిక ఉంటే వంగలపూడి అనితని కొట్టండి అని వలంటీర్ వై. రంజిత్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. పట్టణంలోని సత్యసాయిబాబా కల్యాణ మండపంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వలంటీర్ వై. రంజిత్ కుమార్ మాట్లాడుతూ వలంటీర్లు అంటే స్వచ్ఛందంగా సేవ చేసేవాళ్లు అని తెలుసుకోవాలన్నారు, తాము చేసే సేవ ప్రజల అభివృద్ధి కోసం, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడం కోసం సేవ చేస్తున్నామన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వంలో ఏ పార్టీ వాళ్లు అని అడిగి తెలుసుకుని కేవలం టీడీపీ పార్టీకి చెందిన వారికి మాత్రమే జన్మభూమి కమిటీ వారు సర్వీసులు అందించారు. కానీ ఇక్కడ వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతి ఇంటికి, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలన్న దృఢనిచ్చయంతో ఈ వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. వలంటీర్లపై మీరు చేసే అనుచిత వ్యాఖ్యలను ఆపకపోతే భవిష్యత్‌లో రాజకీయ మనుగడ కోల్పోతారని ఈసందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో పలువురు వాలంటీర్లు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



మహిళకు ప్రభుత్వం చేకూర్చిన లబ్ధిని వివరిస్తున్న ప్రభుత్వ విప్ రామకృష్ణారెడ్డి

కారెంపూడి : సమాజంలో ఉన్న అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి (పీఆర్కే) స్పష్టం చేశారు. కారెంపూడి మండలంలోని పేటసన్నెగండ్ల గ్రామ పరిధిలోని మెయిన్ రోడ్డు ప్రాంతం, బ్రహ్మనాయుడు కాలనీ, పాత సినిమాహాలు సెంటర్‌లో ఎమ్మెల్యే పీఆర్కే శనివారం రాత్రి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి ఎమ్మెల్యే పీఆర్కే వెళ్లి ఇప్పటి వరకు ప్రభుత్వం వారికి చేకూర్చిన లబ్ధిని వివరించారు. వారికున్న సమస్యలను కూడా శ్రద్ధగా విన్నారు. వాటి పరిష్కారానికి అప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలిచ్చారు. ప్రతి గడపలో ఎమ్మెల్యే పీఆర్కేకు సాదర స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ పేటసన్నెగండ్ల గ్రామంలో ప్రభుత్వం వివిధ సంక్షేమ కార్యక్రమాలు డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా 7,159 మందికి లబ్ధి చేకూర్చిందన్నారు. నేరుగా నగదు బదిలీ (డీబీటీ) ద్వారా రూ.136,22,56,917 కోట్ల రూపాయలు అందించడం జరిగిందన్నారు. నాన్ డీబీటీ ద్వారా మరో రూ.17,20,07,917 కోట్లు అందించడం జరిగిందన్నారు. ఆసరా ద్వారా 805 మందికి, అమ్మఒడి ద్వారా 598 మంది చిన్నారుల తల్లులకు, పెన్షన్లు 720 మందికి, రైతు భరోసా 607 మందికి ఇలా 19 రకాల సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు నేరుగా లబ్ధి చేకూర్చడం జరుగుతోందన్నారు. ఈ సంక్షేమం జూన్ 2019 నుంచి జూన్ 2022 మధ్య అందించింది మాత్రమేనని ఇంకా ఇప్పటి వరకు అందించిన సంక్షేమం ఎక్కువగా ఉంటుందన్నారు. కులాలు, పార్టీలు ఇతర తరతమ భేధాలు లేకుండా అర్హులైన అందరికి కూడా సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందించిందని పేర్కొన్నారు. రాజకీయాలు చూడకుండా ప్రతి కుటుంబం బాగుండాలని అర్హత ఉన్న అందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. అవినీతి అక్రమాలకు తావు లేకుండా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యేగా మాచర్ల నియోజకవర్గ ప్రజలందరి క్షేమాన్ని కాంక్షిస్తూ ముందుకు పోతున్నామన్నారు. అందించిన చేయూతను గుర్తు చేసుకుని ప్రజలు ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. ఈ సంక్షేమం అభివృద్ధి ఇలాగే కొనసాగేందుకు జగనన్నకు మద్దతుగా నిలవాలని ప్రజలకు ఎమ్మెల్యే పీఆర్కే విజ్ఞప్తి చేశారు. ఎంపీడీఓ జి శ్రీనివాసరెడ్డి, వివిధ శాఖల అధికారులు గ్రామ సర్పంచ్ జవ్వాజీ నాగేంద్రం, ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ షేక్ షఫీ, ఎంపీటీసీలు కొంగర ఇందిరా దేవిసుబ్రమణ్యం, గాడిపర్తి రమాదేవిపూర్ణయ్య, మాజీ సర్పంచ్‌లు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బియ్యం, కందిపప్పు విక్రయ కేంద్రం ప్రారంభం



పేద మహిళకు సబ్సిడీ పై కందిపప్పును అందజేస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

దుర్గి: రాష్ట్ర ప్రభుత్వం నిత్యవసర సరుకులైన బియ్యం, కందిపప్పును రైస్, డాల్ మిల్లర్లతో మాట్లాడి పేద ప్రజలకు సబ్సిడీ పై అందజేయడానికి నిర్ణయం తీసుకుందని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన దుర్గిలోని బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన బియ్యం, కందిపప్పు విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యవసర సరుకులు పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్న సదుద్దేశ్యంతో పౌర సరఫరాల శాఖ అధికారులకు ఆదేశాలందించడంతో మిల్లర్ల యజమానులతో మాట్లాడి పేదలకు తగ్గింపుపై అందించేందుకు ముందుకు రావడం సంతోషకరమన్నారు. స్థానిక రెవెన్యూ శాఖాధికారులు, మిల్లర్లు సంయుక్తంగా పేదలకు తోడ్పాటునందించాలని ప్రభుత్వ విప్ పీఆర్కే కోరారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్, ఎంపీపీ ఏసూరి సాయిశంకర్, డాల్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కపలవాయి వెంకటప్పయ్య, తహసీల్దార్ ఎం రమేష్ కుమార్, సర్పంచ్ రాయపాటి మాణిక్యం, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

మాచర్ల: రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల వల్ల పేద ప్రజలు నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిన నేపథ్యంలో అన్ని జిల్లాల్లోని నియోజక వర్గాల్లో పౌర సరఫరాల శాఖ డాల్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కందిపప్పు, బియ్యం అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని కోదండ రామాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన కందిపప్పు, బియ్యం తక్కువ ధరకు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రభుత్వ విప్ పీఆర్కే మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ చొరవతో డాల్, రైస్ మిల్లర్ల అసోసియేషన్‌ను సన్న కందిపప్పు కేజీ రూ. 135 చొప్పున రెండు కేజీలు, రూ. 49 చొప్పున 25కే జిల బియ్యం అందించడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డు కానీ, ఆధార్ కార్డు కలిగిఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉదయం 10గం''ల నుంచి సాయంత్రం 5గం''ల వరకు అందుబాటులో ఉండి వస్తువులు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహమ్మద్ హుస్సేన్, కమిషనర్ ఈవి రమణబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, కమిటీ సభ్యులు మేకల కోటిరెడ్డి, ఎంపీపీ బూడిద శ్రీను, మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కొత్తమాసు పాండు రంగారావు, మార్కెట్ యార్డు డైరెక్టర్లు ఆత్మకూరు నారాయణ, గోళ్ళ జనార్ధనరావు, కౌన్సిలర్ పోలా శ్రీను, డాల్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

నేడు కార్మెల్‌మాత మందిరం 5వ వార్షికోత్సవం



రెంటచింతల: స్థానిక నాయుడుపేట ఎస్సీ కాలనీ వద్ద నిర్మించిన కార్మెల్‌మాత మందిరం 5వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం పవిత్ర సమిష్టి దివ్యపూజా బలి సమర్పించనున్నట్లు కానుక మాత చర్చి విచారణ గురువులు రె.ఫాదర్ ఏరువ లూర్దుమర్రెడ్డి శనివారం తెలిపారు. మాజీ సర్పంచ్ గుర్రాల రాజు తన సొంత నిధులతో నిర్మించిన ఈ అద్భుతమైన మందిరంలో కార్మెల్‌మాతతో పాటు పునీత జోజప్పగారు, లోక రక్షకుడైన ఏసుక్రీస్తు ప్రతిమలు ఏర్పాటు చేయడం ఈ ప్రాంతానికే ఓ ప్రత్యేకతను తీసుకువచ్చింది. సాయంత్రం 6గం.లకు విచారణ గురువులు రె.ఫాదర్ ఏరువ లూర్దుమర్రెడ్డి ఆధ్వర్యంలో సహాయక గురువులు స్లీవారెడ్డి, ఫాదర్ కొణతం ఏలీషా రాజులతో కలిసి పవిత్ర సమిష్టి దివ్యపూజాబలిని సమర్పించడం జరుగుతందన్నారు. గ్రామంలోని కథోలికులందరూ ఈ మందిరం వార్షికోత్సవ దివ్యపూజాబలిలో పాల్గొని కార్మెల్ మాత దీవెనలు పొందాలన్నారు.

ప్రభుత్వంపై విషం చిమ్మటమే ఎల్లో మీడియా పని

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



సర్టిఫికెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

దాచేపల్లి : జగనన్న పాలనపై నాలుగేళ్లుగా చంద్రబాబు, పవన్ కల్యాణ్, ఎల్లో మీడియాలు దుష్ప్రచారం చేస్తునే ఉన్నాయని, ఎల్లో మీడియా ప్రచారాన్ని ప్రజలు నమ్మకపోవడంతో ఇప్పుడు ప్రభుత్వం, ప్రజలకు మధ్య వారధుల్లా పనిచేస్తున్న ప్రజా సేవకులైన వలంటీర్లను టార్గెట్ చేసి విషం చిమ్ముతున్నారని గురజాల శాసన సభ్యుడు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. నారాయణపురం బ్రహ్మనాయుడు ఆడిటోరియంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కాసు పలువురు లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మాట్లాడుతూ..రాష్ట్రంలో 70 శాతం మంది మహిళలే వలంటీర్లుగా పనిచేస్తుంటే చంద్రబాబు, పవన్ కల్యాణ్ నోటికి హద్దు అదుపులేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, ఇటువంటి దౌర్భాగ్యపు ప్రతిపక్ష నాయకులు మన రాష్ట్రంలో ఉండడం మన ఖర్మ అంటూ ప్రజలు ఛీకొడుతున్నారని చెప్పారు. గెలిపించినా..ఓడించిన ప్రజలకే ఆ క్రెడిట్ దక్కుతుందని, వలంటీర్, సచివాలయం వ్యవస్థపై నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల అభిప్రాయం తీసుకుంటామన్నారు. రైతులు, రైతు కూలీలు వ్యవసాయ పనుల్లో బిజీగా ఉన్నప్పటికి సొంత కుటుంబ సభ్యుల్లాగా వలంటీర్లు పనిచేస్తూ వారి సమస్యలన్నింటిని పరిష్కరిస్తున్నారని ఆయన వ్యాఖ్యనించారు.

నగర పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం...

నూతనంగా ఏర్పాటైన దాచేపల్లి నగర పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి స్పష్టం చేశారు. రూ 2.50 కోట్లతో కొట్ల బజార్‌ను అభివృద్ధి చేశామని, రూ.3.50 కోట్లతో నారాయణపురం ఆర్‌అండ్‌బీ బంగ్లా నుంచి నడికుడి సచివాలయం వరకు రోడ్డు ఆధునికీకరణ పనులు చేపట్టామని ఆయన వెల్లడించారు. నగర పంచాయతీ పరిధిలో ఇప్పటికే 3వేలకు పైగా ఇంటి పట్టాలు ఇచ్చి స్థలాలు కేటాయించామని, రాబోయే నెల రోజుల వ్యవధిలో మరో 2వేలకు పైగా ఇంటి పట్టాలు ఇచ్చే కార్యక్రమాన్ని చేపడతామని ఆయన స్పష్టం చేశారు. తమ హయంలో పెద్దపెద్ద కాలనీలు నిర్మించామని, టీడీపీ హయంలో ఒక్క కాలనీకి కూడా నిర్మించలేదన్నారు. నగర పంచాయతీ పరిధిలో ఇప్పుడు సెంటున్నర స్థలం రెండు లక్షలు ఉంటే.. రాబోయే రోజుల్లో ఈ స్థలాల విలువ నాలుగింతలుగా పెరగడం వల్ల పిల్లలకు స్థిర ఆస్థిగా ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే కాసు అన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయంలో ప్రజలు తాగునీటిని కూడా ఇవ్వలేకపోయారని, తమ హయంలో ప్రతి ఇంటికి కృష్ణమ్మను అందించేందుకు రూ.16.50 కోట్లతో పనులు చేపట్టబోతున్నామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, మాజీ చైర్మన్ మునగా పున్నారావు, వైస్ చైర్మన్లు షేక్ ఖాదర్‌భాష, కొమెరబత్తిన విజయ్‌కుమార్, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు కందుల జాను, తండా అబ్దుల్‌సత్తార్, మాజీ సర్పంచ్‌లు మందపాటి రమేష్‌రెడ్డి, బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, కమిషనర్ వి. సత్యనారాయణ, పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

వెల్దుర్తి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షుడు చింతా శివరామయ్య అన్నారు. శనివారం మండలంలోని కొత్తపుల్లారెడ్డిగూడెం, శిరిగిరిపాడు గ్రామాల్లో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందించి మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హత ఉండి ఇప్పటి వరకు సంక్షేమ పథకాలు రానివారిని గర్తించి వారికి అక్కడికక్కడే ఉచితంగా ధ్రువీకరణ పత్రాలు అందించి సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కొత్తపుల్లారెడ్డిగూడెం 329, శిరిగిరిపాడు 2లో 278 మందికి ధృవీకరణ పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసి సభ్యుడు రూప్లీ బాలు నాయక్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అలుగుమల్లి సంజీవరెడ్డి, సర్పంచ్‌లు బూడిద వెంకటేశ్వర్లు, బాలు నాయక్, చపారపు లచ్చిరెడ్డి, పాండు నాయక్, ఎంపీటీసీ సభ్యుడు అయ్యన్న, రమావత్ బోడీబాయి, వైఎస్సార్‌సీపీ నాయకులు భూమిరెడ్డి రామాంజిరెడ్డి, పిఆర్ ఏఈ శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ కోటేశ్వరరావు, డిటీ రాజశేఖర్‌నాయక్, పంచాయితీ సెక్రెటరీ మకట్‌లాల్ తదితరులున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

మాచవరం: ప్రజా సమస్యలను పరిష్కరించి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారంల లక్ష్మిరెడ్డి, జడ్పీటీసీ జె.శివాయాదవ్ అన్నారు. మండలంలోని పిన్నెల్లి-2, పిల్లుట్ల గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష గ్రామ సభలు శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు, లబ్ధిదారులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను వలంటీర్ల గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఆయా గ్రామాల్లోని గ్రామ సచివాలయాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో వలంటీర్లు ఇంటింటి సర్వే చేపట్టి గుర్తించిన పలు సమస్యలను పరిష్కరించారు.

మాచర్ల: అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అర్హులకు అందించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని పేద ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్ కోరారు. మున్సిపల్ కమిషనర్ రమణబాబు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలోని సచివాలయ పరిధిలో 12 వార్డులో శనివారం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్ పాల్గొని మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు తీవ్ర కృషి జరుపుతున్నారన్నారు. 28 మందికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

ఫ్యామిలీ డాక్టర్ సద్వినియోగం చేసుకోవాలి

మాచవరం: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా అందించే వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పల్నాడు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి జి.శోభారాణి తెలిపారు. మండలంలోని పిన్నెల్లి-1 సచివాలయ పరిధిలోని డాక్టర్ వైఎస్సార్ విలేజ్ క్లినిక్ సెంటర్‌లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని శనివారం పర్యవేక్షించారు. ఎఫ్‌డీసీ వాహనం, హెల్త్ క్లినిక్ సెంటర్‌లో అందిస్తున్న వైద్య సేవలను గురించి ప్రజలను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ఎస్సీ కాలనీలో నిర్వహించిన ఫ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బందికి పలు సూచనలు, సలహాలు తెలియజేశారు. జిల్లా మలేరియా అధికారి కె.రవీంద్ర రత్నాకర్ పీహెచ్‌సీని సందర్శించి, లేబరేటరీని పరీక్షించి, డెంగీ మాసోత్సవంపై సిబ్బందికి అవగాహన కల్పించారు.పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ చక్రవర్తి, విస్తరణాధికారులు పట్టాభి, సిబ్బంది పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు పరికరాల పంపిణీ

మాచర్ల రూరల్: విభిన్న ప్రతిభావంతులకు ఉచితంగా ఉపకరణాలు, సహాయ పరికరాలను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా సదరన్ క్యాంపును ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఎంపీపీ బూడిద శ్రీనివాసరావు కోరారు. శనివారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో విభిన్న ప్రతిభావంతులకు నిర్వహించిన సదరన్ మెడికల్ క్యాంపులో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్రంలోని ప్రతి ఒక్కరినీ ఆదుకుని ఆర్థికంగా భరోసా కల్పించేందుకు ఇలాంటి ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి వికలాంగులకు చేతి కర్రలు, చంక కర్రలు, వీల్ చైర్‌లు, మూడు చక్రాల సైకిళ్ళు, ఎంఎస్ఐఈడి కిట్లు, అంధుల చేతి కర్రలు, లెప్రసి కిట్లు, డైసీ ప్లేయర్, కృత్రిమ అవయవాలు లాంటి ఉపకరణాలు, సహాయ పరికరాలు అందించేందుకు వైద్యులు పరీక్షలు నిర్వహించి వారిని ఎంపిక చేసి వారికి ఉచితంగాఅందజేయనున్నట్లు తెలిపారు.

ప్రజల ఆశీస్సులతో మళ్లీ అధికారంలోకి వస్తాం

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాసు

దాచేపల్లి : వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల ముందు పెడతామని గురజాల శాసన సభ్యుడు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని మాదినపాడు, కొత్తూరు గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. అనంతరం కొత్తూరులో వైఎస్సార్ విగ్రహం ఆ జెండాను ఎమ్మెల్యే కాసు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత టీడీపీ ప్రభుత్వంలో అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని, తాము ఇది చేశామని చెప్పుకోవడానికి టీడీపీ వాళ్లకు ఏమిలేదన్నారు. 2019 నుంచి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో నియోజకవర్గంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించి వారి ఆశీస్సులు తీసుకుంటామని, టీడీపీ వాళ్లు ఎంత రుణమాఫీ చేశారు..మేమంతా రైతు భరోసా ఇచ్చాం...డ్వాక్రా సంఘాలకు ఎంత వరకు టీడీపీ వాళ్లు రుణమాఫీ చేశారు..మేమంతా చేశాం..గ్రామాల్లో మేమంతా అభివృద్ధి చేశాం....టీడీపీ వాళ్లు ఎంత అభివృద్ధి చేశాం..నిరుపేదలకు ఎన్ని ఇంటి పట్టాలు ఇచ్చాం..వాళ్లేన్ని ఇచ్చారో.. పెన్షన్లు వాళ్లేన్ని ఇచ్చారో...మేమేన్ని ఇచ్చామో....రోడ్లు..డ్రైనేజీలు, .ప్రతిది లెక్కలతో సహా ప్రజలకు వివరిస్తామని ఆయన వెల్లడించారు. తాము ఇచ్చే ప్రగతి నివేదికను చూస్తే టీడీపీ వాళ్ల గుండెలు పగులుతాయని.. తల ఎక్కడ పెట్టుకోవాలో కూడా వాళ్లకు తెలియదని ఎమ్మెల్యే కాసు అన్నారు. ఈ నాలుగేళ్ల ప్రజలకు చేసిన మంచి పనులు చెప్పుకుంటూ ఆత్మ విశ్వాసంతో ఇంటింటికి వెళ్తతున్నామని, రానున్న తొమ్మిది నెలల కాలంలో నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి సంక్షేమ పనులు చేసి ప్రజల వద్దకు వెళ్తామని, ప్రజల ఆశీస్సులు, అండతో మరోసారి వైఎస్సార్ సీపీ విజయఢంఖ మోగించటం ఖాయమని ఎమ్మెల్యే కాసు చెప్పారు. జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు కందుల జాను, తండా అబ్దుల్‌సత్తార్, నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య, సొసైటీ అధ్యక్షుడు బత్తుల లింగారెడ్డి, సర్పంచ్‌లు అనుముల ఆంజనేయరెడ్డి, తాటిపర్తి నర్సిరెడ్డి, బాణావత్ శ్రీనునాయక్, బొడ్డు నరసింహరావు, ఎంపీటీసీ నంద్యాల వీరారెడ్డి, మండల కన్వీనర్ కోట కృష్ణ, మాజీ సర్పంచ్ మందపాటి రమేష్‌రెడ్డి, మాజీ కన్వీనర్ షేక్ జాకీర్‌హుస్సేన్ పాల్గొన్నారు.

అధికారులతో సమీక్ష...

నారాయణపురం ఆర్‌అండ్‌బీ బంగ్లాలో ప్రభుత్వ అధికారులతో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి శనివారం సమీక్ష జరిపారు. దాచేపల్లి, గురజాల మండలాలకు చెందిన తహసీల్దార్లు, ఎంపీడీఓతో పాటు మండల స్థాయి అధికారులతో గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిపై చర్చించారు. ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులతో అభివృద్ధి పనులు చేపట్టాలని, జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక చొరవ చూపాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే కాసు సూచించారు.

వైఎస్సార్ కంటి వెలుగు కింద కంటి పరీక్షలు

జిల్లా వైద్యాధికారిణి శోభారాణి



జానపాడులో వైఎస్సార్ కంటి వెలుగు క్రమంలో పాల్గొన్న జిల్లా వైద్యాధికారిణి శోభారాణి

పిడుగురాళ్ల: అర్హులైన వారందరికి కంటి పరీక్షలు నిర్వహిస్తామని జిల్లా వైద్యాధికారిణి శోభారాణి అన్నారు. మండలంలోని జానపాడు గ్రామంలో వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి వెలుగు ద్వారా ఎంతో మందికి కంటి చూపు కల్పించడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. కంటి వెలుగు పరీక్షలను త్వరితగతిన పూర్తి చేయాలని అసిస్టెంట్ సాంబశివరావును ఆదేశించార. వైఎస్సార్‌హెల్త్ క్లీనిక్‌లో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాలను పరీక్షించి ఏఎస్ఎంలకు, ఆశ వర్కర్లుకు సూచనలు ఇచ్చారు. యాప్‌లలో వచ్చే అప్‌డేట్స్ ఎప్పటికప్పుడు తెలుసుకుని పనిని ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆమె వైద్యసిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో డాక్టర్లు కె. ప్రభావతి, రమాదేవి, హెల్త్ సూపర్‌వైజర్ పి. జయబాబు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దాం



మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు



వార్డులోని సమస్యలను కౌన్సిల్‌లో తెలుపుతున్న కౌన్సిలర్లు సైదావలి

- వార్డులోని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వినతి
- మున్సిపల్ చైర్మన్‌కు మెమోరాండం అందజేసిన కౌన్సిల్ సభ్యులు

పిడుగురాళ్ల: పట్టణంలోని అన్ని వార్డుల్లోని సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావుకు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు మెమోరాండాన్ని అందజేశారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు అధ్యక్షతన మున్సిపల్ సమావేశం జరిగింది. ఈసమావేశంలో మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్ అజెండాలోని అంశాలను కౌన్సిల్ సభ్యులకు చదివి వినిపించారు. ఈసందర్భంగా కౌన్సిలర్ షేక్ సైదావలి తన వార్డులో సీసీ రోడ్లు నిర్మించారు, కానీ స్థానిక ప్రజా ప్రతినిధులకు తెలపకుండానే అధికారులు వారి ఇష్టం వచ్చిన చోట వేశారని సభ దృష్టికి తీసుకుని వచ్చారు. దీంతో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు స్పందించి మాట్లాడుతూ అధికారులు ఆయా వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి ఆయా వార్డు ప్రజా ప్రతినిధి అయిన మున్సిపల్ కౌన్సిలర్‌కు ఖచ్చితంగా సమాచారం అందించాలని సూచించారు. కౌన్సిలర్ కొక్కెర శ్రీను మాట్లాడుతూ రోడ్లు విస్తరణలో భాగంగా 2, 3, 4 వార్డులకు నీరు సప్లై అయ్యే పైపులు పాడు అయ్యాయని, ఈ పైపులైన్‌ను త్వరగా పూర్తి చేస్తే మూడు వార్డులకు నీరు అందుతుందని సభ దృష్టి తీసుకొని వచ్చారు. మున్సిపల్‌ఏఈ రఘువేంద్రను ప్రశ్నించటంతో సోమవారం పైపులైన్ పనులు చేపట్టి మంచినీటిని అందజేస్తామని తెలిపారు. అలాగే కౌన్సిలర్ మాదాల కిరణ్ మాట్లాడుతూ హైస్కూల్ పక్క బజారు నుంచి మొండి గేటు వరకు పైపులైన్ పనులు అయిపోయ్యాయని ఈ రోడ్డుకు వెంటనే సీసీ రోడ్డు వేయాలని తెలిపారు. 9వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన పనులను అజెండాలో అమలు చేసి నిధులు మంజూరు చేయాలని సభ దృష్టికి తీసుకుని వచ్చారు. కౌన్సిలర్ కత్తెరపు వాసుదేవరెడ్డి పట్టణంలో ఉన్న పలు సేవా ఆశ్రమాలకు పన్ను రాయితీ కల్పించాలని సభ దృష్టికి తీసుకుని వచ్చారు. వార్డులోని సమస్యలను లేవనెత్తారు. అదేవిధంగా పలువురు కౌన్సిలర్లు వార్డులలోని సమస్యలను సభదృష్టికి తీసుకొని వచ్చారు. కౌన్సిలర్ అప్పిరెడ్డి మాట్లాడుతూ రోడ్డు విస్తరణ కోసం ఎన్‌క్రోచ్‌మెంట్‌లు ఎందుకు తొలగించలేదని సభ దృష్టికి తీసుకుని రావడంతో చైర్మన్ మాట్లాడుతూ అవి రోడ్డు అభివృద్ధి పనుల్లో భాగంగా ఎన్‌క్రోచ్‌మెంట్‌ను తొలగించడంపై కోర్టును ఆశ్రయించారు, తాము కూడా కోర్టును సంప్రదించడం జరిగిందని, త్వరలోనే కోర్టు ఉత్తర్వులు రాగానే ఎన్‌క్రోచ్‌మెంట్‌నిర్వహించి రోడ్డు విస్తరణ పనులు చేపడతామని తెలిపారు. అనంతరం 33 వార్డుల్లోని కౌన్సిలర్లు తమ వార్డులో జరగాల్సిన అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని మెమోరాండాన్ని మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావుకు అందజేశారు. ఈసందర్భంగా పట్టణంలోని అన్ని వార్డుల్లో మౌలిక వసతులను కల్పించడంతోపాటు అభివృద్ధి పనులను కూడా ఎప్పటికప్పుడు చేపడుతూనే ఉన్నాం, మిగిలిన వార్డులలోని మిగిలిన అన్ని పనులను త్వరలోనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఈసందర్భంగా సూచించారు.

నేడు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చెస్ పోటీలు

మాచర్ల: వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ, పల్నాడు చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం చదరంగం పోటీలు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు ఓరుగంటి చెన్నకేశవరావు, వ్యవస్థాపక అధ్యక్షుడు తిరివీధి వెంకట నాగేశ్వరరావులు శనివారం తెలిపారు. ప్రపంచ చెస్ దినోత్సవం సందర్భంగా స్థానిక కోదండరామ దేవాలయంలో పల్నాడు జిల్లా స్థాయి య్యూ 15 చదరంగం పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పోటీలకు ఒక్కో పాఠశాల నుంచి ఎంతమందైనా క్రీడాకారులు హాజరు కావచ్చునని, చెస్ బోర్డులు వారే తెచ్చుకోవాలని కోరారు. పల్నాడు జిల్లాలోని క్రీడాకారులు ఎవరైనా ఈ పోటీలో పాల్గొనవచ్చునన్నారు. మరిన్ని వివరాలకు ఓరుగంటి చెన్నకేశవరావు, చెస్ కోచ్ కిరణ్ : 9390359759ను సంప్రదించాలన్నారు.